క్లుప్తంగా

విజిలెన్స్ అవేర్‌నెస్ వీక్‌పై అవగాహన



రంగంపేట పీహెచ్‌సీ వద్ద ర్యాలీ చేస్తున్న సిబ్బంది

రంగంపేట: విజిలెన్స్ అవేర్‌నెస్ వీక్‌పై ప్రజలకు అవగాహన సదస్సు నిర్వహించారు. మంగళవారం రంగంపేట పీహెచ్‌సీ వద్ద డాక్టర్ బి.వేణుశ్రీలక్ష్మి మాట్లాడుతూ విజిలెన్స్ అవేర్నెస్ వీక్‌పై వైద్య సిబ్బంది ప్రజలకు అవగాహన కలిగించాలన్నారు. వీటి వలన కలిగే ప్రయోజనాలు వివరించాలని తెలిపారు. అనంతరం ప్లకార్డులు పట్టుకుని ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలోని కె.చిన్నారావు, ఎంపీహెచ్‌ఈఓ పి.ప్రసాద్, ఎంపీహెచ్‌ఎస్ పి.నాగలక్ష్మి, పీహెచ్‌సీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల్లో టీచర్లకు ప్రాధాన్యం



సమావేశంలో పాల్గొన్న నాయకులు

మధురపూడి: జరగబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఉపాధ్యాయులు, సచివాలయం ఉద్యో గులకు ప్రాధాన్యమివ్వాలని బీజేపీ రాజానగరం నియోజకవర్గం కన్వీనర్ నీరుకొండ వీరన్న చౌదరి అన్నారు. మంగళవారం బూరుగుపూడి జంక్షన్‌లోని టీడీపీ కార్యాలయంలో రాష్ట్ర కార్యదర్శి బొడ్డు వెంకటరమణ చౌదరి అధ్యక్షతన ఎమ్మెల్సీ ఎన్నికల సమాయత్తంపై సమావేశం జరిగింది. దీనిలో నీరుకొండ మాట్లాడుతూ గ్రాడ్యుయేట్లలందరికీ ఓటు హక్కు కల్పించే లక్ష్యంతో పనిచేయాలన్నారు. ఉభయ గోదావరి జిల్లాల ఎమ్మెల్సీ అభ్యర్థి రాజశేఖర్ విజయం కోసం కూటమి నాయకులంతా కృషి చేయాలన్నారు. సమావేశంలో ఏపీఆర్ చౌదరి, బత్తుల వెంకటలక్ష్మి, తనకాల నాగేశ్వరరావు, కంటే నాగేశ్వ రావు, అడపా వీరబాబు, కంటే సత్యచక్ర గణపతి, కామిశెట్టి దొరబాబు తదితరులు పాల్గొన్నారు.

దంత వైద్య శిబిరం



దంత వైద్య పరీక్షలు చేస్తున్న దృశ్యం

రాజానగరం: వెంకటాపురంలో జీఎస్ఎల్ దంత వైద్య కళాశాల సహకారంతో మంగళవారం ఉచిత దంత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. 157 మందికి దంత పరీక్షలు చేశారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ గంటా సునీల్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ గోవిందరాజు, హెచ్ఓడీ డాక్టర్ సుదర్శన్, కోఆర్డినేటర్ హరికృష్ణంరాజు తదితరులు సేవలందించారు.

197 మందికి వైద్యసేవలు



రోగులకు వైద్య సేవలు అందిస్తున్న డాక్టర్ రాజు

సీతానగరం: చినకొండేపూడి–2లో ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. సీతానగరం పీహెచ్‌సీ డాక్టర్ ఎస్.రాజు 197 మందికి వైద్య సేవలు అందించారు. అవసరమైన వైద్య పరీక్షలు చేసి, ఉచితంగా మందులు అందజేశారు. అనంతరం సీజనల్ వ్యాధులు రాకుండా తీసుకోవాలని జాగ్రత్తలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్‌హెచ్‌పీ దుర్గ, ఏఎన్ఎం విశాలి, ఆశావర్కర్లు సీతమ్మ, ఆశా, జ్యోతి, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

విధి నిర్వహణలో అంకిత భావంతో ఉండాలి



పుట్టకొండలో చిన్ని, రూన్సీని సత్కరిస్తున్న సత్యనారాయణరెడ్డి,వెంకటరమణ

పెదపూడి: విధి నిర్వహణలో ప్రతి ఒక్కరూ అంకిత భావంతో ఉండాలని ఈఓపీఆర్డీ ఎం.సత్యనారాయణరెడ్డి, పుట్టకొండ గ్రామ సర్పంచ్ వల్లు వెంకటరమణ అన్నారు. పుట్టకొండ గ్రామంలో ఇంత వరకు గ్రామ కార్యదర్శిగా పని చేసిన ఎం.చిన్ని, వెల్ఫేర్ అసిస్టెంట్‌గా పని చేసిన బి.రూన్సీ సాధరణ బదిలీపై మరో సచివాలయానికి వెళ్లారు. వారికి మంగళవారం అభినందన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా సత్యనారాయణరెడ్డి, వెంకటరమణ మాట్లాడుతూ విధినిర్వహణలో ప్రతి ఒక్కరూ ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలందిస్తూ ప్రజల ఆదరణ అభిమానాలు పొందాలన్నారు. అనంతరం వారికి శాలువ కప్పి పూలమాలలు వేసి ఘనంగా సత్కరించారు.

పల్లెలకు దీపావళి శోభ

- భారీగా పెరిగిన బాణసంచా ధరలు
- సామాన్యుల ఆవేదన
- సొంతంగా తయారు చేసుకుంటున్న చిన్నారులు



పందలపాకలో దీపావళి సామగ్రి విక్రయిస్తున్న వ్యాపారులు



పందలపాకలో మందుగుండ సామగ్రి తయారు చేస్తున్న చిన్నారులు

బిక్కవోలు: చిన్నారులకు అత్యంత ఇష్టమైన పండగ దీపావళి. ఈ పర్వదినానికి పది రోజుల ముందు నుంచే బాణసంచా తయారు చేయడంలో నిమగ్నమయ్యారు. దీంతో పల్లెల్లో ఇంటింటా దీపావళి సందడి మొదలైంది. టాపాసులు పేల్చటం, సిసింద్రీలు, బూచక్రాలు, మతాబులు, తారాజవ్వలు, చిచ్చుబుడ్లు ఇలా ఎన్నో రకాల బాణ సంచా కాల్చేందుకు చిన్నారులు ఎంతో ఉత్సాహం చూపుతారు. నియోజకవర్గంలో అనపర్తి, బిక్కవోలు, పెదపూడి, రంగంపేట మండలాల్లో పూర్తిగా గ్రామీణ ప్రాంతాలు కావడంతో చాలా మంది చిన్నారులు టపాసుల తయారు చేసే పనిలో ఉన్నారు. బాణసంచా తయారీ అవసరమైన ముడిసరులకు గతంలో మాదిరిగా గ్రామాల్లో విడిగా విక్రయించకపోవడంతో చిన్నారులు ఇబ్బంది పడుతున్నారు. దీంతో కాకినాడ, రాజమహేంద్రవరం నగరాలలతో పాటు పట్టణాల్లోని హోల్ సేల్ షాపుల్లో ముడి సరకులు తీసుకువచ్చి తగ్గ జాగ్రత్తలతో తపాసులు తయారు చేసుకుంటున్నారు. ప్రస్తుతం పలు చోట్ల సంభవించిన ప్రమాదాల నేపథ్యంలో విచ్చలవిడిగా బాణ సంచా దుకాణాల ఏర్పాటుకు ప్రభుత్వం అనుమతి ఇవ్వలేదు. స్వల్ప సంఖ్యలోనే దుకాణాలకు అనుమతి లభించింది.

బెంబేలెత్తిస్తున్న ధరలు

దీపావళి బాణసంచా ధర ఈ ఏడాది మరింత పెరిగింది. ధర పెరగడంతో సామాన్యులు కొనుగోలు చేసే పరిస్థితి లేదు. వెయ్యి రూపాయాలు వెచ్చించినా ఆశించిన స్థాయిలో మందుగుండ సామానులు రాకపోవడంతో గతంలో ఎక్కువగా గ్రామీణ ప్రాంతాల్లో చిచ్చుబుడ్లు మతాబులు, తారాజువ్వలు తదితర వాటిని దుకాణదారులు స్వయంగా తయారు చేయించి అమ్మేవారు తయారీ సమయం చోటు చేసుకుంటున్న ప్రమాదాలతో పోలీసులు నిఘా పెరగడం, అనుమతులు లభించకపోవడంతో బాణసంచా దుకాణాలు ఏర్పాటు చేసేవారు. సొంత తయారు చేయించడం మానేశారు. దీపావళి అనంతరం నాగుల చవితికి పుట్టల వద్ద బాణసంచా కాల్చడం ఆనవాయితీ. గతంలో కార్తిక పున్నమి వరకు దీపావళి బాణ సంచా కాల్చేవారు. కాని పెరిగిన ధరల నేపద్యంలో కొద్ది సంవత్సరాలుగా దీపావళి, నాగుల చవితులకు మినహా మిగిలిన రోజుల్లో బాణసంచా కాల్చడం మానేశారు.

48 దుకాణాలు

నియోజకవర్గంలో నియోజవర్గంలో 48 తాత్కాలిక లైసెన్సులు ఉన్నాయి. వాటిలో అనపర్తి మండలంలోని అనపర్తిలో 8, పొలమూరులో 4, రామవరంలో 3, కుతుకులూరులో 3, బిక్కవోలు మండలంలోని బిక్కవోలులో 3, బలభద్రపురంలో 4, మరిపాలెంలో 8, తొస్సిపూడిలో రెండు, రంగంపేట మండలంలోని రంగంపేటలో నాలుగు, జి.దొంతమూరులో ఒకటి, వడిశెలేరులో రెండు, పెదపూడి మండలంలోని పెదపూడిలో మూడు, జి.మామిడాడలో రెండు, గండ్రేడులో ఒకటి, కుమరప్రియంలో ఒకటి దీపావళి తాత్కాలిక లెసెన్సు అమ్మకాలు కొనసాగుస్తున్నారు.

ఇదో తీపి జ్ఞాపకం



పట్టణాల్లో కంటే పల్లెల్లోనే దీపావళి సందడి బాగా ఉంటుంది. మా మిత్రులతో కలిసి కాలువ గట్టుపై పోటాపోటీగా సిసింద్రీలు కాలుస్తున్నాం. పెద్దయ్యాకా ఉద్యోగాల రీత్యా ఎవరు ఎక్కడుంటామో తెలియదు. ఇటువంటి తీపి జ్ఞాపకాలు ఎప్పటికీ మరవలేం.

– గొర్రిపోటి గణేశ్వర కార్తికేయ, పందలపాక

దీపావళి అంటే ఎంతో ఇష్టం



దీపావళి పండగ అంటే ఎంతో ఇష్టం. మా ఫ్రెండ్స్‌తో కలిసి మతాబులు, సొంతంగా తయారు చేసుకున్నాం. వారం రోజుల నుంచి పాఠశాల విడిచాక రోజుకో పని చొప్పున చేసుకుంటూ వచ్చాం. మతాబులు తయారీ పూర్తయింది. సొంతంగా తయారు చేసి కాల్చడం ఎంతో ఆనందంగా ఉంటుంది.

– కరక యశ్వంత్, పెదపూడి

జాగ్రత్తలు తీసుకుంటున్నాం



దీపావళి ముందుగుండు సామగ్రి తయారు చేసేటప్పడు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకుంటున్నాం. ఖాళీ చిచ్చుబుడ్లు కొని తెచ్చి మందు కూరి తయారు చేసుకుంటున్నాం. ఆ మందుతోనే మతాబులు కూడా తయారు చేశాం. మిత్రులందరం కలిసి వీటిని సొంతంగా తయారు చేసుకోవడం ఎంతో సంతోషంగా ఉంది.

– ఇజ్జిన వివేక్, కొంకుదురు

బాణసంచా దుకాణాలకు 7 దరఖాస్తులు

రంగంపేట: దీపావళి దుకాణాల ఏర్పాటుకు మండలం నుంచి ఏడు దరఖాస్తులు వచ్చినట్లు ఇన్‌చార్జి తహసీల్దార్ యు.రంజిత్‌కుమార్ తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ రంగంపేట నుంచి 4, వడిశలేరు నుంచి 2, జి.దొంతమూరు నుంచి ఒకటి దరఖాస్తులు వచ్చాయన్నారు.

భూ సర్వేలో తప్పలను సరిచేసుకోండి

బిక్కవోలు: మండలంలో జరిగిన రెవెన్యూ సర్వేలో ఎటువంటి తప్పులు జరిగినా గ్రామ సభల్లో దరఖాస్తు ద్వార విన్నవించుకోవచ్చని ఇన్‌చార్జి తహసీల్దార్ బీఎస్‌వీవీ కృష్ణ అన్నారు. మంగళవారం ఆయన రంగాపురంలో రెండో రోజు గ్రామంలో రెవెన్యూ గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా 55 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. ఆర్ఐ రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యేక అలంకరణలో సుబ్రహ్మణ్యేశ్వర స్వామి



ప్రత్యేక అలంకరణలో స్వామివారు

బిక్కవోలు: స్థానిక కుమార సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారిని ప్రత్యేక అలంకరణ చేశారు. మంగళవారం భారీ ఎత్తున భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. పంచామృత అభిషేకాలు, పూజలు నిర్వహించారు. స్వామివారి ప్రత్యేక అలంకరణ చేశారు. అనంతరం దేవదాయ శాఖ ఆధ్వర్యంలో అన్నసమారాధన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయం ఈఓ భాస్కర్, సిబ్బంది ప్రసాద్, సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

ప్రార్థనా మందిరం ప్రారంభం



ప్రార్థనా మందిరాన్ని ప్రారంభిస్తున్న జక్కంపూడి రాజా

రాజానగరం: నరేంద్రపురంలో బేదంపూడి సూర్యారావు ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన ప్రార్థనా మందిరాన్ని మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్ సీపీ యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షుడు జక్కంపూడి రాజా మంగళవారం ప్రారంభించారు. అనంతరం అదే గ్రామంలో అనారోగ్యంతో వైద్య చేయించుకుని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న ఉల్లి రాంబాబును పరామర్శించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యుడు తంగెళ్ల చిలకమ్మ, స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకులు పబ్బన శ్రీను, ప్రగడ రాంబాబు, శివన్నారాయణ, వీరబాబు, సత్యనారాయణ, విష్ణు, తదితరులు పాల్గొన్నారు.

అవినీతి రహిత సమాజం ప్రతి ఒక్కరి బాధ్యత



ప్రతిజ్ఞ చేస్తున్న విద్యార్థులు

రాజానగరం: సమాజాన్ని అవినీతి రహితంగా తీర్చిదిద్దడం ప్రతి ఒక్కరి బాధ్యతని, ఇందుకు ప్రభుత్వం, పౌరులు, ప్రైవేట్ రంగాల వారంతా ఒకే తాటిపైకి రావాలని ఓఎన్‌జీసీ సీజీఎం సోమశేఖర్ అన్నారు. విజిలెన్స్ అవగాహన వారోత్సవాల్లో భాగంగా గైట్ ఇంజినీరింగ్ కళాశాలలో మంగళవారం నిర్వహించిన సదస్సులో ఆయన ముఖ్యఅతిథిగా ప్రసంగించారు. భావి భారత నిర్మాణంలో యువత కీలకపాత్ర వహించాలని, అవినీతి వ్యతిరేక పోరాటంలో చురుగ్గా పాల్గొనాలన్నారు. మరొక సీజీఎం భాస్కర్ మాట్లాడుతూ ఓఎన్‌జీసీ ఆధ్వర్యంలో ఈ నెల 28వ తేదీ నుంచి నవంబరు 3వ తేదీ వరకూ విజిలెన్స్ వారోత్సవాలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా అవినీతికి వ్యతిరేకంగా స్ఫూర్తిని కలిగించే రీతిలో విద్యార్థులకు వివిధ రకాల పోటీలు నిర్వహించి, విజేతలకు బహుమతులు అందజేశారు. అనంతరం అవినీతికి వ్యతిరేకంగా పోరాటం చేస్తామంటూ విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ఓఎన్‌జీసీ డీజీఎం డాక్టర్ ఎం.శ్రీనివాస్, ప్రిన్సిపాల్ డాక్టర్ ఎంవీఎస్ బాలు, జీజీయూ డైరెక్టర్ డాక్టర్ పీఆర్‌కే రాజు తదితరులు పాల్గొన్నారు.

హార్ట్, బ్రెయిన్ స్ట్రోక్‌ల నివారణపై అవగాహన



అతిథులను సత్కరించి, జ్ఞాపికలను అందజేస్తున్న దృశ్యం

రాజానగరం: దివాన్‌చెరువులోని వీజేస్ ఫార్మసీ కళాశాలలో మంగళవారం హార్ట్ స్ట్రోక్, బ్రెయిన్ స్ట్రోక్‌ల నివారణపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇటీవల వయస్సుతో నిమిత్తం లేకుండా అనేక మంది హార్ట్ స్ట్రోక్, బ్రెయిన్ స్ట్రోక్‌లకు గురవుతున్నారని రాజమహేంద్రవరంలోని డెల్టా ఆస్పత్రి న్యూరో అండ్ వ్యాస్కులర్ ఇంటర్వేన్షనల్ రేడియాలజిస్టు డాక్టర్ శ్రావణ్ నాగులకొండ అన్నారు. అనుకోని పరిస్థితులలో ఎవరైనా ఈ విధంగా అనారోగ్యానికి గురైతే తక్షణమే ప్రాథమిక వైద్య సేవలు అందించడంతోపాటు నాలుగు గంటలలోగా ఆస్పత్రికి తరలిస్తే, ప్రాణాపాయం లేకుండా చూడవచ్చన్నారు. న్యూరో ఫిజీషియన్ డాక్టర్ మరెల్ల రాజ్యలక్ష్మి మాట్లాడుతూ స్ట్రోక్ రాకుండా ఉండాలంటే అందుకు అవసరమైన కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. డయాబెటీస్, మద్యం, మత్తు పదార్థాలు ఎక్కువగా సేవించడం వంటి అలవాట్లు ఉన్న వారికి స్ట్రోక్ వచ్చేందుకు అవకాశం ఉంటుందన్నారు. వీటికి దూరంగా ఉంటూ, ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లను అలవర్చుకోవడం ఉత్తమ మార్గంగా పేర్కొన్నారు. అనంతరం అతిథులను సత్కరించి, జ్ఞాపికలను అందజేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ డి.నరేంద్ర, కరస్పాండెంట్ డాక్టర్ ఎస్‌వీవీ జగన్మోహన్‌రెడ్డి, డైరెక్టర్ డాక్టర్ ఎన్.నిరుపారెడ్డి, డీన్ డాక్టర్ కె.శ్రీనివాస్, ఎస్ఎస్ఎస్ పీఓ డాక్టర్ బి.సునీల్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

ఇసుక ట్రాక్టర్ డ్రైవర్ల తీరుపై ప్రజల ఆగ్రహం



సీతానగరంలో జగన్‌మోహన్‌ను ఈడ్చుకువెళ్తుతున్న ట్రాక్టర్

సీతానగరం: ఇసుక ట్రాక్టర్లు డ్రైవర్ల తీరుపై మండల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వంగలపూడి ర్యాంపు నుంచి ఇసుక ట్రాక్టర్లను నిలిపివేయాలని కోరినా వ్యక్తిని రెండు వందల మీటర్ల వరకూ ట్రాక్టర్‌తో ఈడ్చుకెళ్లిన సంఘటన సీతానగరంలో చోటు చేసుకుంది.

వివరాల్లోకి వెళ్లితే... వంగలపూడి ర్యాంపు నుంచి సోమవారం రాత్రి 7.30 గంటలకు ఎనిమిది ఇసుక ట్రాక్టర్లు వేగంగా వస్తున్నాయి. అదే సమయంలో రామచంద్రపురం నుంచి కోడేబత్తుల జగన్‌మోహన్ రావు కూడా మోటారుసైకిల్‌పై వస్తున్నాడు. ఆయన వెళ్లేందుకు ట్రాక్టర్లు ఎంతకీ తప్పుకోలేదు. వాటిని ఓవర్‌టేక్ చేయడానికి సింగవరం నుంచి ప్రయత్నించిన ఆయన సీతానగరం వద్ద ట్రాక్టర్‌ను ఓవర్‌టేక్ చేసి నిలిపివేశారు. ఎందుకు అంత వేగంగా వెళుతున్నారు.. ఇసుకపై టార్పాలిన్ ఎందుకు వేయలేదు అని జగన్‌మోహన్‌రావు ప్రశ్నించాడు. దీంతో ఆయనకు డ్రైవర్లు మధ్య వాగ్వాదం జరిగింది. దీంతో ఓ ట్రాక్టర్ డ్రైవర్ 150 మీటర్ల వరకూ జగన్‌మోహన్‌రావును ఈడ్చుకుంటా తీసుకెళ్లారు. ఇది చూసి స్థానికులు ట్రాక్టర్‌ను నిలిపివేసి, పోలీస్ స్టేషన్‌కు ఫిర్యాదు చేశాడు. పోలీస్‌స్టేషన్‌కు వెళ్లిన ఇరు వర్గాలతో చర్చించారు. అయితే రోడ్డు పక్క షాపు సీసీ కెమెరాలో జగన్‌మోహన్‌ను ఈడ్చుకువెళ్లడం రికార్డు అయింది. రాత్రుల సమయంలో ఇసుక ట్రాక్టర్లు తిరగడానికి అనుమతి లేదు. ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకూ ఉంది. ఇసుక ట్రాక్టర్లు డ్రైవర్ల వ్యవహార శైలి ఏమి బాగాలేదని, గత ప్రభుత్వంలో ఇటువంటి దారుణాలు లేవని, ఇప్పుడు రోడ్డు ఎక్కాలంటే భయం వేస్తుందని ప్రజలు అంటున్నారు.

లెప్రసీ రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు కృషి

పెదపూడి: జిల్లాలో 2027 సంవత్సరం నాటికి పూర్తి స్థాయిలో లెప్రసీ వ్యాధిని నిర్మూలించి, లెప్రసీ వ్యాధి రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని కాకినాడ జిల్లా కుష్టు, క్షయ, ఎయిడ్స్ నియంత్రణ అధికారి ఆర్.రమేస్ అన్నారు. సంపర గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రం, జెడ్పీ ఉన్నత పాఠశాలను ఆయన మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 9, 10 తరగతుల విద్యార్థులకు లెప్రసీ వ్యాధి గుర్తింపు, దాని నిర్మూలన అంశాలపై అవగాహన కల్పించారు. ఇప్పటికే గ్రామాల్లో వైద్య సిబ్బంది ఇంటింటికి వెళ్లి ఈ వ్యాధిపై అవగాహన కల్పిస్తున్నారన్నారు. ఈ వ్యాధిని గుర్తించి ప్రాథమిక దశలోనే నిర్మూలించడానికి కృషి చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో వైద్యాధికారి శ్యామల, ఫిజియోథెరపిస్టు చక్రధర్, డీపీఎంఓ అప్పలరాజు, పాఠశాల హెచ్ఎం త్రిమూర్తులు, సిబ్బంది ప్రసాద్, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పడిపూజ



రామవరంలోపూజలు చేస్తున్న అయ్యప్ప స్వామి భక్తులు

పెదపూడి: అనపర్తి మండలం రామవరం గ్రామంలో అయ్యప్ప స్వామి దేవాలయంలో మంగళవారం రాత్రి లక్ష బిల్వార్చన పడిపూజ ఘనంగా నిర్వహించారు. ఉదయం 6 గంటలకు స్వామివారికి గణపతి హోమం, ప్రత్యేక అభిషేకాలు చేశారు. మధ్యాహ్నం మూడు గంటలకు గ్రామోత్సవం కన్నె స్వాములు, గురుస్వాముల ఆధ్వర్యంలో నిర్వహించారు. సాయంత్రం రేగడమీల్లి రామ్‌దేవశర్మ గురుస్వామి ఆధ్వర్యంలో పడిపూజ నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రతినిధులు కర్రి వెంకటరెడ్డి, కొవ్వూరి శ్రీనివాస్‌రెడ్డి, గిడుతూరి సూరిబాబు, పడాల వెంకటరామారెడ్డి, కొవ్వూరి అమ్మిరెడ్డి, తాడి తమ్మిరెడ్డి, మల్లిడి శ్రీనివాసారెడ్డి, మల్లిడి ఆదిరెడ్డి తదితరులు పాల్గొనారు.

2న మండల సమావేశం

సీతానగరం: వచ్చే నెల రెండో తేదీన మండల పరిషత్ సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్టు ఎంపీడీఓ ఎం.భారతి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మధ్యాహ్నం 2 గంటలకు సమావేశం నిర్వహిస్తామని తెలిపారు. ఎంపీపీ గుర్రాల జ్యోత్స్న అధ్యక్షతన జరిగే సర్వసభ్య సమావేశంలో మండలంలోని ఎంపీటీసీలు, సర్పంచులు, వివిధ శాఖాధికారులు పాల్గొవాలన్నారు.

పండ్ల తోటలకు కోతుల బెడద

మధురపూడి: పండ్ల తోటలకు కోతుల బెడద పట్టుకుంది. మెట్టప్రాంతమైన కోరుకొండ మండలంలో పండే బత్తాయి, జామ, బొప్పాయి, సపోటే తదితర పండ్ల తోటలను వానరం ధ్వసం చేస్తున్నాయి. పక్వానికి వచ్చిన పండ్లతో పాటు, పిందెలను కొరికి పడేస్తున్నాయి. దీంతో తీవ్ర నష్టానికి గురవుతున్నామని రైతులు వాపోతున్నారు. రాజానగరం నియోజకవర్గంలోని కోరుకొండ, రాజానగరం, సీతానగరం మండలాల్లో 18,520 ఎకరాల విస్తీర్ణంలో పండ్ల తోటలున్నాయి. అధికారులు స్పందించి కోతులను పట్టుకుని సుదూర ప్రాంతానికి తరలించాలని రైతులు కోరుతున్నారు.

బాధితులకు బియ్యం, నగదు పంపిణీ



ఏపీత్రయంలో బాధితులకు సాయం అందజేస్తున్న మాజీ ఎమ్మెల్యే సూర్యనారాయణరెడ్డి

పెదపూడి: అగ్ని ప్రమాద బాధితులను ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవాలని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి అన్నారు. ఏపీత్రయం గ్రామంలో ఈ నెల 27న జరిగిన అగ్ని ప్రమాద బాధిత కుటుంబాలను ఆయన మంగళవారం పరామర్శించారు. ఈ అగ్ని ప్రమాదంలో ఐదు కుటుంబాలు నిరాశ్రయులయ్యారు. ఒక్కో కుటుంబానికి 25 కేజీల బియ్యం, పార్టీ రాష్ట్ర కార్యదర్శి అద్దంకి ముక్తేశ్వరరావు, నియోజకవర్గ సర్పంచుల సమాఖ్య అధ్యక్షుడు కొటికలపూడి చినబాబు, మండల కన్వీనర్ గుత్తుల రమణ, స్థానిక పార్టీ నాయకులు సమకూర్చిన నగదుతో ఒక్కొక్కరికి రూ.4 వేలు చొప్పు ఆర్థిక సాయం పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యురాలు పెండెం జ్ఞాన ప్రసూన, పీఏసీఎస్ మాజీ చైర్మన్ గుండా ఈశ్వరరావు, కర్రి సత్యనారాయణ, పెండెం కృష్ణ, వీరబాబు, అడబాల శ్రీను, కారపల్లి సుందరరావు, కుంటెళ్ల కొండబాబు, కొల్లు నానాజీ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి బాల్ బ్యాడ్మింటన్ పోటీలకు దీవెన



అనపర్తిలో విద్యార్థిని అభినందిస్తున్న పాఠశాల ఉపాధ్యాయ బృంధం

పెదపూడి: రాష్ట్ర స్థాయి బాల్ బ్యాడ్మింటన్ పోటీలకు తమ పాఠశాల తొమ్మిదో తరగతి విద్యార్థి ముమ్మిడివరపు దీవెనశ్రీప్రణిత కల్యాణి అండర్–17 బాలికల విభాగంలో ఎంపికైనట్టు అనపర్తిలోని జీబీఆర్ పాఠశాల హెచ్ఎం సీహెచ్ రామారావు తెలిపారు. ఆయన మంగళవారం మాట్లాడుతూ స్కూల్‌గేమ్స్ ఫెడరేషన్ వారు జిల్లా స్థాయిలో నిర్వహించిన అండర్–17 బాల్ బ్యాడ్మింటన్ విభాగంలో ఉత్తమ ప్రదర్శనతో రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైందన్నారు. ఆ విద్యార్థినిని జీబీఆర్ విద్యా సంస్థల అధినేత తేతలి ఆదిరెడ్డి(కొండబాబు), యాజమాన్య సభ్యులు గొలుగూరి రామారెడ్డి, డీన్ జి.హరిప్రసాద్, ప్రైమరీ స్కూల్ హెచ్ఎం కె.భువనేశ్వరి కామాక్షి, వరలక్ష్మి, ఏఓ ఆచారి తదితరులు అభినందించారు.

రాష్ట్రస్థాయి అథ్లెటిక్ పోటీలకు సంపర విద్యార్థి



రాష్ట్ర స్థాయి అథ్లెటిక్ పోటీలకు ఎంపికైన విద్యార్థితో ఉపాధ్యాయులు

పెదపూడి: రాష్ట్ర స్థాయి అథ్లెటిక్ పోటీల్లోని లాంగ్‌జంప్ విభాగంలో తమ విద్యార్థి సిరిసెట్టి సూర్యనారాయణ ఎంపికైనట్టు సంపర జెడ్పీ ఉన్నత పాఠశాల హెచ్ఎం రాకుర్తి త్రిమూర్తులు తెలిపారు. ఆయన మంగళవారం మాట్లాడుతూ రాజమహేంద్రవరంలో జరిగిన జిల్లా స్థాయి అథ్లెటిక్ పోటీల్లో సూర్యనారాయణ పాల్గొని ద్వితీయ స్థానం సాధించి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యాడన్నారు. వచ్చె నెల 2న నుంచి శ్రీకాకుళం జిల్లాలో జరగే రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటాడన్నారు. ఆ విద్యార్థిని పీఎంస్ కమిటీ అధ్యక్షుడు జి.రామకృష్ణ, అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు మట్టా రామయ్యన్న, శిక్షణ ఇచ్చిన వ్యాయామ ఉపాధ్యాయుడు శ్రీనివాస్‌ను అభినందించారు.

అభివృద్ధే ధ్యేయంగా కృషి



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

పెదపూడి: నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయంగా కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. మండల పరిషత్ సర్వ సభ్య సమావేశం ఎంపీపీ కేతా తులసి అధ్యక్షతన మంగళవారం నిర్వహించారు. కార్యక్రమానికి ఎక్స్‌అఫిషియోగా ఎమ్మెల్యే హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారులు, ప్రజాప్రతినిదులు పరస్పర సహకారంతో ప్రజలకు అభివృద్ధి, సంక్షేమ పథకాలు అందించడానికి కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా ఎంపీపీ తులసి మాట్లాడుతూ ఎన్డీఏ ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం ఏర్పాటు చేస్తానని చేసిన వాగ్దానాన్ని త్వరగా అమలు చేయాలని కోరారు. కాంగ్రెస్‌గుల ఎంపీటీసీ సభ్యుడు పేపకాయల వెంకటరమణ మాట్లాడుతూ నూతనంగా ఏర్పాటు చేసిన మద్యం దుకాణాలకు సంబంధించి గ్రామాల్లో బెల్టుషాపులు ఏర్పాటు చేస్తున్నారని వాటిని లేకుండా తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ముందుగా వ్యవసాయ, విద్యా, ఉపాధి హామీ పథకం మొదలగు శాఖల వాటి అభివృద్ధి పనులు వివరించారు. అలాగే మిగిలన శాఖలన్ని శాఖల వారిగా వివరించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యురాలు పేపకాయల వెంకటలక్ష్మి, ఎంపీడీఓ నల్లమిల్లి నరేంద్రరెడ్డి, తహసీల్దార్ పి.వి.సీతాపతిరావు, సామాజిక ఆరోగ్యకేంద్రం సూపరింటెండెంట్ అనుష, ఈఓపీఆర్డీ ఎం.సత్యనారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

క్రీడా పోటీలు ప్రారంభించిన ఎమ్మెల్యే

పెదపూడి: క్రీడా కారులు క్రీడా స్ఫూర్తితో మెలిగి ఉన్నత స్థానాలు సాధించాలని ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. అనపర్తిలో రామారెడ్డి బాలుర ఉన్నత పాఠశాలలో ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా స్కూల్‌గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అండర్ –14, 17 బాలుర , బాలికల బాల్‌బ్యాడ్మింటన్ త్రోబాల్ క్రీడాపోటీలను మంగళవారం ఎమ్మెల్యే ప్రారంభించారు. క్రీడా కారుల నుంచి క్రీడా వందనం స్వీకరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, ఎన్డీఏ నాయకులు పాల్గొన్నారు.

రోడ్డు మరమ్మతు పనుల పరిశీలన

రాజమహేంద్రవరం కాకినాడ కెనాల్ రోడ్డులో జరుగుతున్న మరమ్మతు పనులు నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. ఆయన అనపర్తిలో మంగళవారం కెనాల్ రోడ్డు మరమ్మతు పనులు పరిశీలించారు.